

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 30 నవంబర్ 2024 15 పేజీలు




# కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు
# మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు
- అలుగునూర్‌లో కేసీఆర్ దీక్షాదివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అలుగునూర్‌లో కేసీఆర్ దీక్షాదీవాస్..లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం అసన్నమైందని, ఇందుకు ప్రజలందరు సంఘటితం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ అలుగునూర్ లో జరిగిన కేసీఆర్ దివాస్ దీక్షా సభలో ఆయన మాట్లాడారు.అమలుకు నోచుకోని హామీలిచ్చి ప్రజలను (మిగతా 2లో)





## పండుటాకుల వేధింపుల
# వ్యధలు తీర్చేదెవరు?

- కొడుకుల ఆదరణ కరువు
- ఇంటిని వీడి వెళ్తున్న కొందరు.. ఆత్మహత్యలు చేసుకుంటున్న మరి కొందరు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న వృద్ధుల సంరక్షణ కేసులు..ప్రజావాణి ,ట్రిబ్యునల్‌కు ఫిర్యాదులు

**సూర్య జగిత్యాల**

ఒకప్పటి వృద్ధాప్యం అంటే గౌరవం పొందిన అనుభవాల సగర్వ సమూహం. నేడు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడాల్సిన కొందరు కొడుకులు, కూతుర్లు



పట్టించుకోవడం లేదు.మలి సంధ్యలో కష్టాలు పడుతూ నిస్సహా యులై ఆసరా కోసం కంట తడి పెడుతున్న వృద్ధులు ఉమ్మడి జిల్లాలో ఎందరో ఉన్నారు. ఆస్తుల కోసం వేధింపులకు గురిచేయడం, ఆస్తులను బలవంతంగా తమ పేరిట మార్చుకో వడం,ఆ తర్వాత పోషణ, వైద్య ఖర్చులు చూసుకోక పోవడం,చేయి చేసుకోవడం వంటి ఘటనలతో ఆ వృద్ధ తల్లిదండ్రులను కృంగి పోయేలా చేస్తున్నారు. ఆశ్రమాల్లో చేర్పిస్తున్నారు. కారణాలు ఏవైనా తల్లిదండ్రులను ఒంటరి వారిని చేయడంతో వారు విసిగి వేసారి ఇంటి నుంచి వెళ్ళిపోవడమో, ఆత్మహత్యలకు పాల్పడడమో చేస్తున్నారు. వీరి స్థితిగతులు మార్చాలని , (మిగతా 2లో)

## మహిళలు, పిల్లల సంక్షేమానికి
# శుక్రవారం సభ

2లో

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య చిగురుమామిడి**






## కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు

# మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పక్కదారి పట్టించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరబడే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు.ప్రభుత్వ ఒంటెద్దు పోకడలను అడ్డకట్ట వేసేందుకు ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రేవంత్ అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తుంది కదా ఒక్కసారి ప్రలలోకి జనం నీకు ఏలా షాపనార్థాలు పెడుతున్నారో అర్థం అవుతుందన్నారు.ఎక్కడికైనా పోదాం ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలు చెబుతారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలను ఓవైపు ప్రజలు చీదరించుకుంటున్నారని, అది చాలక కాంగ్రెస్ ప్రభుత్వ ఏముఖం పెట్టుకుని విజయోత్సవాలు అర్థం కావడం లేదన్నారు.2001లో కేసీఆర్ టిఆర్ఎస్ ను స్థాపించి రాజీలేని పోరాటం



చేశారని,చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాడని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కొనియాడారు.తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగర్ జిల్లాయేనని కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి,ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ 2001లో ఉవ్వెత్తున ఎగసిన పడిన ఉద్యమానికి తల్లొగ్గే విధిలేని పరిస్థితుల్లో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పలేదన్నారు.ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాల పునాదులతో రాష్ట్రాన్నిసాధించిన ఘనత కేసిఆర్ తో పాటు తెలంగాణ ప్రజలకు దక్కుతుందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసిఆర్ అడుక్కునే పరిస్థితి వస్తుండేదంటూ సిఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలీ గోటికి కూడా సరిపోదని కేటీఆర్ ఏద్దవా చేశారు. ఈ సభలో మాజీ రాజ్యసభ్యుడు బండ ప్రకాష్,మాజీ ఎంఎల్ఏ లు సంకే రవిశంకర్, రసమయి బాలకిషన్,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు జివి రామ క్రష్ణారావు,జిల్లా పరిషత్ మాజీ చేర్ పర్సన్ కమనుల్ల విజయ, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ రవిందర్ సింగ్, మేయర్ సునీల్ రావు, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుటాకుల వేధింపుల వ్యధలు తీర్చేదెవరు. ?

*(మొదటి పేజీ తరువాయి)*

తగిన చేయూత నిచ్చి అండగా నిలవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అనే ప్రభుత్వ గుర్తింపు సంఘం రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తోంది. ఆ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం వృద్ధులను వేధిస్తున్న వారిలో కొడుకులు 60 శాతం,కొడళ్లు 26 శాతం, కూతుర్లు 14 శాతం మంది ఉన్నారని ,అసోసియేషన్ తరపున అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, నిరాదరణకు గురవుతున్న వయోధికులకు ఆసరాగా ఉంటూ ట్రిబ్యునల్ లో వారి తరపున కేసులు దాఖలు చేస్తూ పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

- జగిత్యాల పట్టణంలో ఓ వార్డుకు చెందిన వృద్ధుడు కొడుకు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఇంటిని వదలి వెళ్ళిపోయాడు.
- ఇదే పట్టణంలో నలుగురు కొడుకులు ఆమెకు వస్తున్న పెన్షన్ డబ్బుల కోసం చేయిచేసుకుంటూ, నిరాదరణకు గురిచేస్తు చివరికి ఊరవతల ఉన్న శ్మశాన వాటిక లో విడిచి వెళ్లగా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సంక్షేమ అధికారికి సమాచారం అందించగా,ఆ వృద్ధురాలిని సఖీ కేంద్రంలో ఉంచి సేవలు అందిస్తున్నారు.
- జగిత్యాల జిల్లాలోని కోరుట్ల కు చెందిన ఓ కొడుకు వృద్ధ తండ్రిని పోషించక పోవడంతో ఆర్డీవో ను ఆశ్రయించారు.ఆర్డీవో ఇచ్చిన తీర్పును పాటించని ఆ కనికరం లేని కొడుకుకు 3 నెలల జైలు శిక్ష విధించారు.
- సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ కుమారుడు తన తండ్రి పేరిట ఉన్న ఆస్తులన్నీ తన పేరిట పట్టా మార్పు చేయించికొని నిరాదరణకు గురిచేస్తున్న పరిస్థితిలో ఆర్డీవో దృష్టికి తేగా ఆ కుమారునికి కౌన్సెలింగ్ ఇచ్చారు.జైలు శిక్ష,జరిమాన,ఆస్తి తిరిగి తండ్రి పేరిట మార్పు,గురించి ఆర్డీవో వివరించడంతో ఆ కుమారుడు పరివర్తన చెందాడు.
- పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గొల్లపల్లి లో ఆస్తి వివాదం కారణంగా కొడుకు సింగరేణి రిటైర్డ్ కార్మికుడైన తన తండ్రి మధునయ్యను ట్రోసి వేయగా కిందపడి మృతి చెందాడు.
- జమ్మికుంటలో ఓ వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.జగిత్యాల రూరల్ మండలంలో ఓ వృద్ధురాలు తాను పడుకున్న మంచాన్ని చితిగా భావించి నిప్పంటించికొని లోకాన్ని వీడింది.

**వృద్ధుల సంరక్షణ చట్టం ఇలా**

వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని 2007లో వచ్చిన సీనియర్ చట్టం చెబుతోంది. సొంత సంపాదనతో పోషించుకోలేని వయోధికులు తమ పిల్లల నుంచి పోషణ,వైద్య ఖర్చులు అడగవచ్చు. ఆస్తులని కూడా వెనక్కి తీసుకొనేలా ప్రభుత్వం చట్టాన్ని సవరించింది.

**ఈ ఏడాది ఆత్మహత్యలు,మిస్సింగ్ కేసులు**

జగిత్యాల జిల్లా మిస్సింగ్ 00 ఆత్మహత్యలు 08, కరీంనగర్ జిల్లా మిస్సింగ్ 27 ఆత్మహత్యలు 35, సిరిసిల్ల జిల్లా మిస్సింగ్ 00 ఆత్మహత్యలు 06, పెద్దపల్లి జిల్లా మిస్సింగ్ 04 ఆత్మహత్యలు 09.

**ఈ ఏడాది ట్రిబ్యునల్ కు అందిన ఫిర్యాదులు.**

జగిత్యాల జిల్లా వచ్చినవి 66 పరిష్కారం 56 విచారణ దశ 10, కరీంనగర్ జిల్లా వచ్చినవి 48 పరిష్కారం 19 విచారణ దశ 25, సిరిసిల్ల జిల్లా వచ్చినవి 38 పరిష్కారం 12 విచారణ దశ 26, పెద్దపల్లి జిల్లా వచ్చినవి 34 పరిష్కారం 18 విచారణ దశ15

### వీటిపై దృష్టి సారించాలి

**- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**



వయోధికులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి. అన్ని మున్సిపాలిటీల్లో వయోధికుల డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఏజెన్సీ తో కొనసాగుతున్న హెల్ప్ లైన్ 14567 కు బదులుగా 100,104 మాదిరిగా ప్రభుత్వ హెల్ప్ లైన్ ను అందుబాటులోకి తేవాలి. వృద్ధులైన పురుషులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వయోధికులకు అన్నిప్రభుత్వ, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రభుత్వం తరపున అందించాలి. అన్ని జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు నిర్మించాలని మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్య క్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాం.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. పెద్దకల్వలలో నిర్వహించే సీఎం సభ ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సభా ప్రాంగణం తో పాటు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. సభా వేదికకు, సభకు వచ్చే మార్గాలు, బారికెడ్ల ఏర్పాటు, విఐపి మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీసు బందోబస్తు అంశాలపై అధికారులకు కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9,000 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామ క పత్రాలను ముఖ్యమంత్రి అందజేయ నున్నారు. ఈ నేపథ్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్ లు పాల్గొన్నారు.





## మహిళలు, పిల్లల సంక్షేమానికి శుక్రవారం సభ

**- ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి**

**సూర్య చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు, పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ, బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## రైతు పండుగకు ఆహ్వానం

**- రైతు వేదికల్లో సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం**

**- రైతులందరూ తరలిరావాలి**

**- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 30 వ తేదీన(శనివారం)రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 15 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ గ్రామాలకి సమీపంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్న రైతు వేదికలకు పెద్ద ఎత్తున తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ కోరారు.చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురు మామిడి, మానకొండూరు, హుజురాబాద్ రైతు వేదికల తో పాటు కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి, శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, వి సైదాపూర్ మండలంలోని సైదాపూర్, జమ్మికుంట మండలంలోని తనుగుల, వీణవంక మండలంలోని చల్లూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల రైతు వేదికల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పాల్గొని ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

శనివారం 30 నవంబర్ 2024




# కాలంపై చేసిన చెరగని సంతకమే కేసీఆర్

**- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ - కెసిఆర్ ఆనవాళ్లు తొలగించడం ఎవరి తరం కాదు**

**- కెసిఆర్ దీక్షతోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడింది - కెసిఆర్ దీక్ష లేకుంటే తెలంగాణ పుట్టుకే లేదు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

కాలంపై చేసిన చెరగని సంతకమే కేసీఆర్ అని, కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరము కాదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ దీక్ష చేపట్టి 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిరిసిల్లలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమంలో దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష 1952 లోనే మొదలైంది అన్నారు. ఏళ్ళుగా స్వరాష్ట్ర సాధన కోసం చేస్తున్న ఉద్యమాలకు దశ దిశ చూపింది తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తారంటున్నారని, కానీ కెసిఆర్ ఆనవాళ్లను తొలగించాలంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానవాళ్లను తొలగించాలని వెల్లడించారు. డిసెంబర్ 9 లేకుండా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండు లేదన్న దేశపతి శ్రీనివాస్, తెలంగాణ ఆవిర్భావ





దినోత్సవాన్ని చెరిపేస్తావా అంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా తెలంగాణ పుట్టుకకు కారణమైంది కేసీఆర్ దీక్షనని ఆయన ఉద్ఘాటించారు.రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ సాధించాలంటే రాజకీయ పోరాటమే శరణ్యమని నమ్మిన కేసీఆర్ అందుకోసం ఎన్నో త్యాగాలకు సిద్ధపడ్డారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మును పెన్నడూ లేని రీతిలో ఉధృతంగా సాగిందన్న ఆయన, కెసిఆర్ ఒక్క పిలుపుతో రోడ్లపై ప్రజా సముద్రం పొంగిపొర్లిందన్నారు. యూనివర్సిటీలు యుద్ధ మైదానాలయ్యాయని, కార్మిక,కర్షక ఉద్యోగులందరూ ఒక్కతాటిపై వచ్చి తెలంగాణ పోరాటాన్ని సాగించారన్న విషయం గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా కెసిఆర్ నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమంలోనే చారిత్రక అధ్యాయమని దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు. 11 రోజులపాటు కేసీఆర్ దీక్షతో ప్రజల్లో పెల్లుబికిన స్వరాష్ట్ర ఆకాంక్షకు తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేసింది అన్న విషయం మర్చిపోవద్దన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిరిసిల్ల గడ్డ పాత్ర ప్రత్యేకమైనదన్న ఆయన,తెలంగాణ కోసం ఎన్నికల్లో నిలబడ్డ ప్రతి నాయకునికి సిరిసిల్లలో విజయమే దక్కిందని పేర్కొన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నేలకొండ అరుణతోపాటు మాజీ గ్రంథాలయ అధ్యక్షులు నాయకులు ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు గజబింకర్ రాజన్న, సెస్ డైరెక్టర్లు, ప్యాక్స్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు,పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు దీక్ష దివస్లో పాల్గొన్నారు.



## రైతు పండుగకు ఆహ్వానం

**- రైతు సోదరులు అందరూ తరలిరావాలి**

**- సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రసారం**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రైతు పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఆ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది అని పేర్కొన్నారు. జిల్లాలోని 13 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలోని రైతు సోదరులందరూ తమ గ్రామాలకి సమీపంలో ఉన్న రైతు వేదికలకు తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.కోనరావుపేట మండలం నిజామాబాద్, తంగళ్లపల్లి మండలం తాడూరు, గంభీరావుపేట మండలం నర్మాల, రుద్రంగి, ముస్తాబాద్ మండలం బద్దెనకల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వీర్నపల్లి, ఇల్లంతకుంట రైతు వేదికల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## వైభవంగా శ్రీ సిద్ది లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం

**-స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్**

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండలం మానాల గ్రామంలో వెలిసిన శ్రీ సిద్ది లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీ సిద్ది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఉదయం స్వామి వారి ఎదుర్కోలు, పల్లకిలో స్వామి వారి ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం శ్రీ సిద్ది లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం ముత్యాల తలంబ్రాలచే కన్నుల పండుగగా జరిగింది. భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవంను కనులారా తిలకించారు. వచ్చిన భక్తులు స్వామివారికి కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ ఆది,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సిద్ది లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ఆ స్వామి వారిని వేడుకున్నాను అన్నారు. స్వామివారి కోవెల వద్ద జాతరకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ అల్లూరి మానస, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, జక్కు వంశీ, మాడిశెట్టి అభిలాష్, లక్కకుల రమేష్ తో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు పండుగకు ఆహ్వానం

**- మండల వ్యవసాయ అధికారి పి. సందీప్**

**- రైతు సోదరులందరూ తరలిరావాలి**

**- సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం**

**సూర్య, కోనరావుపేట**



రైతు పండుగ వేడుకల్లో భాగంగా నేడు మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతు వేదికలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సందీప్ తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి నిజామాబాద్ రైతు వేదికకు మండలంలోని రైతు సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని కోరారు.

## రైతు పండుగకు రైతు సోదరులందరూ తరలిరావాలి

**- మార్కెట్ కమిటీ చెర్మన్ కొమిరిశెట్టి విజయ**

**సూర్య, గంభీరావుపేట**



ప్రజాపాలన మొదటి సంవత్సరం సందర్భంగా గంభీరావుపేట మార్కెట్ యార్డులో ఈనెల 28 29 30 తేదీలలో జరిగే రైతు పండుగకు రైతు సోదరులందరూ తప్పకుండా హాజరు కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపు నిచ్చారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లాలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో రైతులు తరలి వెళ్లి విజయవంతం చేయాలని సూచించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని మిగతా రైతులకు కూడా తొందరలోనే రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి పాలకవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు

**సూర్య, రుద్రంగి**



రాజన్న సిరిసిల్ల దీక్ష దివాస్ కార్యక్రమానికి శుక్రవారం రుద్రంగి మండలం నుండి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం కేసీఆర్ ఆ రోజు ప్రాణత్యాగానికి కూడా వెనుకాడలేదన్నారు. ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మాజీ ఎంపీటీసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, సుందర్ నాయక్, తలారి నర్సయ్య, మోహన్, గజన్ లాల్, చెప్యాల గణేష్, దుబ్బ రవి, అల్లూరి గంగారెడ్డి, దయ్యాల నారాయణ, సింగారపు గంగారెడ్డి, సంగారపు గంగాధర్, నరేష్, వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సాయి వర్మ

**సూర్య, ఇల్లంతకుంట**



మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జవారిపేట గ్రామానికి చెందిన సాయి వర్మను నియమిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొనగా,తన నియామకానికి సహకరించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 30 నవంబర్ 2024




# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

## - శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి

## - బీర్పూర్ మండల్ లో ఘనంగా హిందూ చైతన్య అఖండ దీప మహాపాదయాత్ర

**సూర్య, బీర్పూర్**

ప్రపంచంలోనే అత్యుత్తమమైన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని శ్రీ సత్యానంద ఆశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి అన్నారు. శుక్రవారం బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వెలిగించిన అఖండ జ్యోతితో మండలంలోని వివిధ గ్రామాలలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్రను నిర్వహించారు. బీర్పూర్, నరసింహులపల్లి, తుంగూర్, కొలువాయి, తాళ్ల ధర్మారం గ్రామాల గుండా ఈ యాత్ర కమ్మునూరు చేరుకుంది. ఈ పాదయాత్ర వెంట మహిళలు,భక్తులు భజనలతో, భక్తి పాటలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజలు మంగళహారతులు ఇస్తూ, స్వామి వారిపై పూలవర్షం కురిపిస్తూ భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం కమ్మునూరులో గోదావరి మాతకు చీరే, సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామీజీ మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకునే హైందవ ధర్మం సుభిక్షంగా ఉంటేనే ప్రపంచ శాంతి సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానవక్తగా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరు సోదరులమే అనే భావనను పెంపొందించడం కోసం ఈ మహా పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక సమరసతలో భాగంగా గత నెల రోజుల నుండి బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాలను గ్రామాలలోని దళిత బస్తీల్లో నిర్వహించడం జరిగిందన్నారు. కుల, వర్గ, భేదాలు మరిచి మనమంతా హిందువులం అనే భావనను చాటి చెప్పడం కోసం ఇలాంటి చైతన్య యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అనేక కుట్రలు జరుగుతున్నాయని, కులం పేరుతో ప్రాంతం పేరుతో, వర్గం పేరుతో, వర్ణం పేరుతో హిందూ సమాజాన్ని చీల్చి తమ పబ్బం గడుపుకునేందుకు దేశంలో ఎన్నో శక్తులు పనిచేస్తున్నాయని, అలాంటి వారి పన్నాగాలను తిప్పి కొట్టి ఈ సమాజాన్ని సంఘటితంగా ఉంచే బాధ్యత హిందూ సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్ర సహ కార్యదర్శి పుల్లూరి రామారావు,కనికరం లచ్చన్న,సంపూర్ణ చారి,భూమారెడ్డి, బీర్పూర్ దేవాలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్య, వొద్దిపర్తి మధు కుమార్ ఆచార్య, వొద్దిపర్తి సంతోష్ ఆచార్య,సర్ల రవితేజ, గడ్డమీది రామచంద్రం, గర్షకుర్తి రమేష్, ఐందెల రాజేశం, తాటి నారాయణ,కదారి లక్ష్మీనారాయణ, బోధనపు రాములు, మెండు గంగాధర్, బోరుకాని సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# గణితంపై పట్టు జీవితంలో ఉన్నతికి మెట్టు

**సూర్య, వెల్గటూర్**

విద్యార్థి దశ లో అన్ని సబ్జెక్టు లపై దృష్టి సాధిస్తూనే గణితంపై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ గణిత ఫోరం వెల్గటూర్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ త్వరగా జీవితంలో స్థిరపడాలంటే గణితంపై పట్టు అవసరమన్నారు. గణిత సాధన వల్ల విభిన్న ఆలోచనా విధానం అలవడుతుందన్నారు. లెక్కలు అంటే భయం వీడి దీనిపట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ దోహదపడతాయన్నారు. కరీంనగర్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ మంచాల సురేష్ కుమార్ తన తల్లిదండ్రులు వెంకటస్వామి సరోజన జ్ఞాపకార్థం విద్యార్థులకు మెమోంటోస్ స్నాక్స్ విరాళం అందించారు. విజేతలుగా నిలిచిన ఎస్ అమూల్య, ఏం వైష్ణవి (ZPHS వెల్గటూర్), కే. అంజలి (ZPHS ముత్తునూరు), ఎం సుశాంత్, ఏం. సంజయ్ (ఆదర్శ పాఠశాల కుమ్మరపల్లి), జి. భాను ప్రసాద్ బిసి గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, మండల గణిత ఫోరం అధ్యక్షులు మాదాడి శ్రీధర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు యాలం కొండల్ రెడ్డి, సతీష్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మలత, సి ఆర్ పి వైద్య వెంకటేష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలు

**- ఎంఈఓ బోనగిరి ప్రభాకర్**

**సూర్య, వెల్గటూర్**



రకాల కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వెల్గటూరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడంలో వారి సృజనాత్మకత బహిర్గతం అయిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని అభిలషించారు. మధ్యాహ్న భోజన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బందెల అనిల్ కుమార్, ఉపాధ్యాయులు గోనె సత్యం, నరేష్ కుమార్, వీరాబత్తిని శ్రీనివాస్, గాజుల రమ్యశ్రీ, శ్రీలత, వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య, ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నంకు చెందిన రాందేని మహేష్ ఇటీవల విద్యుత్షాతంతో మృతి చెందగా ప్రభుత్వం నుండి మంజూరు చేసిన 4 లక్షల 50 వేల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును మహేష్ కుటుంబానికి ప్రభుత్వ లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల నాయకులతో కలిసి శుక్రవారం అందజేశారు.

**- మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవి పాఠశాలలో భోజన వసతి పరిశీలన

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల దరూర్ క్యాంపులో గల కస్తూరిబా పాఠశాలను ఆహార పర్యవేక్షణ అధికారి, ఐకేపి ఏపిఎం వొడేల గంగాధర్ శుక్రవారం తనిఖీ చేసి, భోజన వసతి, నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరి గింది. అలాగే బియ్యం,పప్పులు,ఇతర వంట సామగ్రిని,వాటి ముద్రణ తేదీ, త్రాగునీరు,పరిశుభ్రత, రికార్డుల నమోదు తదితర అంశాలను రూరల్ మండల ఐకేపి ఏపియం వి.గంగాధర్ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టళ్లను సందర్శించి భోజన సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలు, రికార్డులను పరిశీలించడం జరిగింది.పాఠశాల ఎస్.ఓ. కవిత అకౌంటెంట్ వనిత తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య, కోరుట్ల టౌన్**



బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన కోరుట్ల పట్టణ బీజేవైఎం నాయకులను కోరుట్ల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అధ్యక్షులు కలాల సాయిచందు, ప్రధాన కార్యదర్శులు గోనెల రాజశేఖర్, మర్రిపెల్లి నవీన్, ఉపాధ్యక్షుడు దమ్మా సంతోష్, ఎడమ నెపెల్లి సాయి, బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు తదితర నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ చేయబడిన నాయకులకు టిఫిన్ పంపిణి చేసిన బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడ వేణి నరేష్, ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్‌లను పలువురు అభినందించారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు చేసిన వైద్యులు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఆర్ బి ఎస్ కే, జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరం లో 600 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్ష నిర్వహించి, దృష్టిలోపం ఉన్న 25 మంది విద్యార్థులను గుర్తించి, వారికి త్వరలో జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తామని నేత్రాధికారి కే.తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ కే రేవతి, ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి

**సూర్య, ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని మాతా శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెలవారీగా డెలివరీస్ జరిగిన రిజిస్టర్‌ను పరిశీలించారు. డెలివరీలు తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల తప్పకుండా కనీసం 50 డెలివరీలను జరిగేలాగా చూడాలని ధర్మపురి ఏరియా హాస్పి టల్ ఆర్ఎం ఓ డాక్టర్ రామకృష్ణకు సూచించారు. పరిసర గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ హాస్పిటల్‌లోనే ప్రసవం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ వరశ్యాములు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ఖాతాదారుని కుటుంబానికి భీమా చెక్ పంపిణి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన కుంచపు లక్ష్మి అనే ఖాతాదారురాలు ఇటీవల మృతి చెందగా శుక్రవారం కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మార్కండేయులు రెండు లక్షల బీమా చెక్కును,మృతురాలి భర్త భూమయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్,అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని రూరల్**



గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, ఖాన్ సాయి పేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదిహేడు శాతం తేమ కలిగిన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో కేంద్రాలను సకాలంలో ప్రారంభించుకున్నామన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నప్పుడు రైతుల బాధలకు చలించి సన్న వడ్లకు బోనస్ ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఖాతాల్లో రూ.ఐదు వందల బోనస్ జమ చేస్తుండటం పట్ల రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందన్నారు. కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు పెద్ది రాజు ప్రభా కర్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, నాయకులు ఎడ్ల సత్యనారాయణ, జాగిరి సదానందం, దాసరి గట్టయ్య, కారెంగుల తిరుపతి, మంథని లింగయ్య, కుడుదుల కోటయ్య, మహదేవ్, దాసరి వెంకన్న, రైతులు,హమాలీలు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ లెర్నింగ్ ద్వారా ఎంతో నేర్చుకోవచ్చు

## - పుస్తక పఠనంతో పాటు ప్రాక్టికల్ కూడా ముఖ్యం - జె.ఎన్.టి.యు కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**




మిషన్ లెర్నింగ్ ద్వారా ఎంతో నేర్చుకోవచ్చునని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సీ.ఎస్.ఇ, సీ.ఎస్.ఎం బ్రాంచ్ ల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా జాతీయ స్థాయి వర్క్ షాప్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానానికి, పరిశ్రమ పరిజ్ఞానానికి చాలా వ్యత్యాసం ఉంటుందని, ఇట్టి వ్యత్యాసాన్ని పూరించుకునేందుకు ఇలాంటి వర్క్ షాప్ లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం, సమస్యలకు సరైన సమాధానాలు ఇచ్చే సామర్థ్యాన్ని సంతరించుకోవడమే మిషన్ లెర్నింగ్ అని ఆయన అన్నారు. ఇవన్నీ అనుభవం ద్వారానే సిద్ధిస్తాయన్నారు. ప్రస్తుతం మిషన్ లార్నింగ్, బిగ్ డేటా ట్రెడింగ్ ఉన్నందున రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్క్ షాప్ ఇతర కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు హాజరైనారు. మొదటి రోజున పైథాన్, మెషిన్ లెర్నింగ్ పరిచయం, బేసిక్ ను వివరించడం జరిగింది. రాబోయే కాలమంతా మిషన్ లార్నింగే అన్నారు. హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సాదిక్, జయసూర్య, అఖిల తో పాటు మిషన్ లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్స్ నేర్పించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి.తిరుపతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు కె. శ్రీనివాస రావు, ఎన్.వంశీ, అజ్మీరా,నరహరి, జి.శ్రీధర్, స్టూడెంట్ సమన్వయ కర్తలు సందీప్, సహస్ర, అంకిత, దేవి చరణ్, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2 నుంచి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్ ట్రైనింగ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్‌లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు, అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్. డిగ్రీ / బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు. వివరాల కోసం తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ పెద్ద పెల్లి నందు సంప్రదించాలని తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తక్షణమే పే స్కేల్ వర్తింప చేయాలని మధ్యాహ్నం భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. టి ఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి సంధ్యారాణి, జె రమేష్, ఎస్ రమేష్, సి ఆర్ పి ఎస్ వి వీరయ్య, కె చంద్రకళ, కె కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగకు తరలిరావాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఈనెల 30న మహబూబ్ నగర్‌లో జరగనున్న రైతు పండుగకు పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్ పిలుపునిచ్చారు. మండలంలోని అప్పన్నపేట కార్యాలయం వద్ద శుక్రవారం రైతు సంబరాలు నిర్వహించారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించడం ద్వారా రైతులకు వ్యవ సాయం పండుగలా మారిందని అన్నారు. పెద్దపల్లి నుండి రైతుకు రైతు పండుగకు తరలి వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో విండో కార్యదర్శి గడ్డి తిరుపతి, రైతులు దేవయ్య, రవీందర్, రాజు, శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు పండుగ మహాసభ

## - జిల్లాలో 14 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నేడు జరిగే రైతు పండుగ మహాసభ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు వీలుగా పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడతారని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేందుకు గుండారం, ముత్తారం,గుంజ పడుగు,రత్నాపూర్, ఎలి గేడు,తెలుకుంట, రాఘవపూర్, కాట్నపల్లి, శ్రీరాంపూర్, ఓదెల, బ్రాహ్మణ పల్లి, ఎలకలపల్లి, మేడిపల్లి, బోట్ల వనపర్తి రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ గ్రామ సమీపంలో ఉన్న రైతు వేదికలలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

**సూర్య మంథని**



మంథని నియోజకవర్గంలోని కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మలహర్ రావు మండలాలకు 72 కల్యాణ లక్ష్మి, 38 సీ ఎం ఆర్ ఎఫ్, చెక్కులు మొత్తం 110 చెక్కులను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించి ఇప్పించారు. కాటారం మండలము 10 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మలహర్ రావు మండలంలో 9 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహా ముత్తారం మండలానికి 51 కల్యాణ లక్ష్మి చెక్కులు, 09 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహదేవ్ పూర్ మండలానికి 21 కల్యాణ లక్ష్మి, 2 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. మహాదేవపూర్, సూరారం, కాటారం, గంగారం, మలహర్ రావు, ఎడ్లపల్లి, కొయ్యూరు, వల్లెం కుంట, మల్లారం, తాడిచెర్ల, మహా ముత్తారం, కొర్లకుంట, యామన్ పల్లి, పెగడపల్లి, గండి కామారం, దోప్పలపాడు, నర్సింగాపూర్, బోర్ల గూడెం, ఇతర గ్రామాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది.

# రామగిరి ఖిల్లా ను సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లాను శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు సందర్శించారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి,స్థపతి వెంకటేశ్వర్లు ఖిల్లా పైకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగిరిఖిల్లా పర్యాటక అభివృద్ధికి రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయం విదితమే. మంత్రి ఆదేశానుసారం దేవాదాయ శాఖ అధికారులు ఖిల్లాను సందర్శించి శ్రీ రామచంద్రుని ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించారు. అధికారులు సుమారు 4 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ సర్వే నిర్వహించి క్షేత్రానికి కావాల్సిన సదుపాయాల గురించి అరా తీసారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సత్యనారాయణ చార్యులతో పాటు మాజీ జడ్పీటీసీ గంటా వెంకట రమణ రెడ్డి,మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,పన్నూరు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# డి విన్నర్ జానులిరికి స్వాగతం పలికిన సినీ అభిమాన సంఘం ఐక్యవేదిక

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



Etv డి సెలబ్రేషన్ డాన్స్ 2024 కాంటెస్ట్‌గా వెళ్లి మన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జానులిరి డి విన్నర్ ట్రోఫీని గెలుచుకొని గోదావరిఖని వచ్చేస్తున్న సందర్భంగా సినీ అభిమానం సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఏ మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం గడ్డ కళాకారులకు నిలయంగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు నీలకంటే రాము, అభిమాన సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ గుండేటి రాజేష్, గట్ల రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పట్ల సతీష్ మృతి

## - సతీష్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మంథని మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ కుమార్ శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందారు. అందరితో కలుపుకోలుగా ఉండే సతీష్ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సంతాపం ప్రకటించారు. సతీష్ సోదరుడు శ్రీరంభట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే...

## - తెరచాటు రాజకీయాలకు వారికి పెట్టింది పేరు
## - మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెరచాటు రాజకీయాలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకపోవడం తో ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ, రాష్ట్రాల అభివృద్ధిని పక్కనపెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా పాలనను అందించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైనందునే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ సీట్లకు పరిమితం చేసి ప్రజలు జలక్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఇవ్వకుండా ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసిన విషయం మర్చిపోవద్దన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేసిన విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. కాగా అధికార దాహంతో స్వార్ధ రాజకీయాలు చేస్తే ఏ పార్టీకైనా ప్రజల్లో విశ్వాసం ఉండకుండా పోతుందని, ఈ విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తుంచుకోవాలని హితువు పలికారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి అధిష్టానం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ పార్టీ నేతలు మతిభ్రమించి అనవసరపు విమర్శలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లాలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయినా ముత్యం పేట చక్కెర కర్మాగారాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని, అప్పట్లో ఆ ప్రభుత్వం కర్మాగార లే ఆఫ్ ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ముత్యంపేట చక్కెర కర్మగారాన్ని పునరుద్ధరణ చేయడానికి కసరత్తులు ప్రారంభించిందని, ఈ విషయం తెలుసుకోకుండా బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అనవసరపు రాద్ధంతాలకు పోయి బీజేపీ నాయకులు తమ విలువను పోగొట్టుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవ రెడ్డి, మార్గం గంగాధర్, పార్టీ నాయకులు పిప్పెర రాజేష్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య ధర్మపురి**



ధర్మపురి మండలం కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 18 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి దీక్షపరులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వార్షికోత్సవం సందర్భంగా నిర్వ హించిన పడి పూజలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఆలయాన్ని ఏర్పాటు చేసి నేటికీ 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం గా ఆలయ నిర్వాహకులు భీమనాతి అశోక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్ష లు తెలిపారు. ఆలయానికి సంబంధించి కమాన్ నిర్మాణం తదితర అంశాల ను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తప్పకుండా కామాన్ నిర్మాణం, ఆలయ అభివృదికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఆ మణికంఠుడి కరుణ కటాక్షాలు నియోజక వర్గ ప్రజానీకం పైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న జి. అంజలి, ఏ. పూజిత, ఏ. రోహిత్ లకు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే శ్రీనివాస్, గాయత్రి కళాశాలల కరస్పాండెంట్ అలింక్ శ్రీనివాసులు శిక్షణ పూర్తి చేసుకున్న వారిని అభినందిస్తూ ఇంటర్ఎన్న్ షిప్ సర్టిఫికెట్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకుని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ వెంకటేష్, శ్రీధర్, సంతోష్, కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన జిల్లా గేజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గం

**సూర్య జిగిత్యాల**



మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా గేజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. నూతనంగా నియామకం కాపాడిన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు,అసోసియేట్ అధ్యక్షుడు అరిగెల అశోక్, కోశాధికారి గణేష్, ఉపాధ్యక్షుడు విజేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అత్తినేని శ్రీనివాస్, నాయకులు జెలెందర్ రెడ్డి, సలీం, లావణ్య, రచన, ఉమేశ్వరి, విజయెందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం ట్రాఫిక్ సీఐ గా పురుషోత్తం

**సూర్య-గోదావరిఖని**



రామగుండం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా కె. పురుషోత్తం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై-2002 బ్యాచ్ కి చెందిన పురుషోత్తం నిజామాబాద్ టాస్క్ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తుండగా ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ రాజేంద్రప్రసాద్ సిర్పూర్ కాగజ్ నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన సీఐ పురుషోత్తం మాట్లాడుతూ వాహనదారుల, రోడు పై నడుచుకుంటూ వెళ్లే ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై కఠినంగా విహరించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా రహదారి భద్రత నియమాలు, నిబంధనలు పాటించాలని లేకుంటే జరిమానా, కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. రహదారి భద్రతలో గణనీయమైన అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తానని సీఐ పురుషోత్తం భరోసా ఇచ్చారు.

### మరణించిన కుటుంబాన్ని పరామర్శ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ జిల్లా మాజీ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి తల్లి మరణించగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

### ప్రైవేటు పాఠశాలపై అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ పాఠశాలపై పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు కి రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఒక్కో గదిలో పరిమితికి మించి విద్యార్థులను కూర్చోబెడుతున్నారని,విద్యార్థులకు ఫిజికల్ డెవలప్మెంట్ కోర్స్,సంబంధిత సామాగ్రి లేకపోవడం మరియు శిక్షణ ఇవ్వకపోవడం, విద్యార్థులు సైకిళ్ళు పెట్టుకోవడానికి షెడ్ ఏర్పాటు చేయలేదని, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించకపోవడం వలన ఆకతాయిల ఆగడాలకు అంతులేకుండా పోతుందని, పాఠశాల ప్రాంగణం నందు విద్యుత్తు దీపాలు లేవని, వాణి స్కూల్ యాజమాన్యం బుక్స్ పేరిట యాజమాన్యం వారే ఎక్కువ ధరకు బుక్స్ అమ్ముతూ తల్లిదండ్రుల దగ్గర ప్రతి సంవత్సరం 10 నుండి 15 లక్షల వరకు లాభాలు గటిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

### గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాములు యాదవ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన సలేంద్ర రాములు యాదవ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా వేల్పుల నాగరాజు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాత రాజు యాదవ్‌ల నియామకం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేషంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గొఱ్ఱెల కాపరులు ఆర్థికంగా ఎదగాలనే ప్రధాన ఉద్దేశంతో ఏర్పడిన సంఘమే గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పలమారు మల్లేష్ యాదవ్, గొడుగు రాజ కొమురయ్య, మామిండ్ల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, మెండే అంజయ్య యాదవ్, తమ్మినవేని కొమురయ్య యాదవ్, బండ నిఖిల్ యాదవ్, అల్లి సురేష్ యాదవ్,అమ్ముల భూమయ్య యాదవ్, తాతరాజు యాదవ్, కే. శ్రీనివాస్ యాదవ్,జంగ మహేందర్ యాదవ్, పోల్ రాజు యాదవ్, శంకర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, నర్ల సాయి యాదవ్, బత్తుల లింగం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### ఓసీపీ-1 లో ఐఓసీఎల్ అధికారుల పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టును శుక్రవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్) అధికారులు బి. అనిల్ కుమార్, కమల్ శీల్ లు సందర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి.రాజశేఖర్ వారిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ముందుగా వ్యూ-పాయింట్‌ని సందర్శించి బ్లాస్టింగ్ చేసే విధానాన్ని, బ్లాస్టింగ్‌ను వీక్షించారు. అదే విధంగా వాతావరణ సమతుల్యత పై తీసుకుంటున్న చర్యలను పీఓ రాజశేఖర్ వివరించారు. అనంతరం రెమెడియేషన్ ప్లాన్ స్థితిగతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా (ఈసి) ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ స్థితిగతులను, పనులను పరిశీలించారు. ఓసీపీ-1లో ప్లాంటేషన్ బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఓసిఎల్ ఈ.డీ బి. అనిల్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ సీజీఎం కమల్ శీల్, సంజీవ్ తివారీ తో పాటు, పీఓ జంగేటి రాజశేఖర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ భాస్కర్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నేడు రాఘవాపూర్ రైతు వేదిక వద్ద రైతు పండుగ

**సూర్య-పెద్దపల్లి రూరల్**




తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల పండగ కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదిక వద్ద నేడు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అలివేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల రైతులు రైతువేదిక వద్దకు తరలి రావాలని, ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయగలరని కోరారు. ఇప్పటివరకు పెద్దపల్లి మండలం లో 2005 మంది సన్న రకాలు పండించిన వంటి రైతులకు7,93,79,200 (ఏడు కోట్ల, తొంబై మూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల రూపాయల) బోనస్ రైతుల ఖాతాల ద్వారా చెల్లించబడినవని అన్నారు.

# ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక ఘట్టం ' దీక్షా దివాస్ '

## - బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక ఘట్టం దీక్షా దివాస్ అని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన దీక్షా దివస్ సమావేశం లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాజీమంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూపాదయాత్రలు, రహదారుల దిగ్బంధం, రాస్తారోకోలు, ఎన్నో నిరసనలతోనే ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. దేశమే ఆశ్చర్యపోయే విధంగా జరిగిన ఆనాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకోవడానికే దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం లేదు నాయకులు లేరు ..కార్యకర్తలు మీరే 4 సంవత్సరాలు కఠోర శ్రమ చేయాలని అన్నారు. అప్పటి సీఎం చంద్రబాబు నేతృత్వం లో రైతులకు వ్యతిరేకంగా కరెంట్ బిల్లు పెట్టేందుకు తీర్మానం చేయగా దాని వ్యతిరేకించిన కేసీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ లో బీడు భూములు, నిరుద్యోగ సమస్య పోవాలంటే తెలంగాణ తప్పక రావాలని నమ్మిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఎంతో మంది నాయకులు ఉద్యమాన్ని చేసి వారు విఫలమయ్యారు.



తెలంగాణ రావడానికి అంతిమ నిర్ణయం దీక్ష దివాస్ అన్నారు. 2008లో 16 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు, నలుగురు శాసనమండలి సభ్యులు రాజీనామా చేశారు. ప్రజల చైతన్యులై మళ్ళీ ఎన్నికయ్యారు. 2009లో మరొక్కసారి పదవులు త్యాగం చేశారు. ఉద్యమాల తో వచ్చిన తెలంగాణ 14 నెలల పాలనలో కాంగ్రెస్ అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఎంతో మంది బలిదానా లతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్రం కల సాకారం కావడానికి నాంది పలికిందని అన్నారు. తెలంగాణ ద్రోహి గా ఉన్న రేవంత్ రెడ్డి సీఎం గా కొనసాగుతున్నారు. ఏ స్వార్థం లేకుండా కేసీఆర్ స్వయంగా దీక్ష దివాస్ ఉద్యమానికి పిలుపు ఇస్తే ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి తెలంగాణ సాదించు కున్నారు. ప్రజలు9 కాంగ్రెస్ పాలనను ఎండగడుతువున్నారు. మరి కార్యకర్తలు మీరు ఎలా ఉన్నారు... కార్యకర్తలో ఉత్సాహం కొరవడింది. సోషల్ మీడియాలో అక్టీవ్ గా ఉండాలని సూచించారు. బిఆర్ ఎస్ అధికారంలోకి వచ్చే వరకు ఎవరు విశ్రమించ వద్దని పిలుపునిచ్చారు. నిస్వార్థంగా పాలన అందించిన పార్టీ బి ఆర్ ఎస్ మాత్రమె అన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా? కాంగ్రెస్ పెట్టిన ప్రజాపా లన ఏమైంది...ఓటు వేసిన కాంగ్రెస్ తీరు మారలేదు. నమ్మితే మోసం చేశారు. కేసీఆర్ పథకాలు, అభివృద్ధి పనులు మీరు మరచి పోయారు. ఇప్పుడు ఆ పథకాలు బావున్నాయని కాంగ్రెస్ వాళ్ళు చెబుతున్నారు. ప్రజల కోసమే బి ఆర్ ఎస్ పనిచేస్తుంది అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ చరిత్రలో మరచి పోనీ రోజు అని అన్నారు. సమాజం బాగుపడాలంటే కేసీఆర్ రావాలని పిలుపునిచ్చారు. 11 రోజుల నిరాహార దీక్ష ఫలితంగానే తెలంగాణ సాధ్యం అయిందని అన్నారు. దేశములో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తప్పులు చెప్పి అధికారంలోకి వచ్చారు. వృద్ధులకు 200 నుండి 2016 పెంచి పెన్షన్ అందించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల కు తెలియజేయాలని అన్నారు. అందరి లక్ష్యం కేసీఆర్ ను సీఎం చేయడమే. తెలంగాణ అస్థిత్వం కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘువీర్ సింగ్, గంట రాములు, ములవిజయా రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ శ్రేణులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## - అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి - గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి

## - ప్రతి క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఖనిజ అభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే కంకర, గ్రానైట్ తదితర క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమించకుండా చూడాలని ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదలశాఖ, భూగర్భగనులశాఖ, రెవెన్యూ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికా రులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కంకర గ్రానైట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు.జిల్లాలోని ప్రతి క్వారీ ప్రవేశ ద్వారం, బయటకు వెళ్లే ద్వారంతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని,జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాల న్నారు. 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయా లని ఆదేశించారు. వీటి మానిటరింగ్‌ను నిర్వాహకులకు కాకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. డిఫాల్ట్ అయిన 67 క్వారీల్లో పనులు జరగడానికి వీల్లేదన్నారు.ఆ క్వారీలకు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేయాలని ఆదేశించారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేయాలన్నారు. దీనిపై అటవీ, రవాణా, పోలీస్, రెవెన్యూ, ఖనిజశాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పా టు చేయనున్నట్లు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని రకాలుగా క్వారీలను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం లో ఆర్డిఓ హేశ్వర్,మైనింగ్ ఏడి రామాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు నకిలీ విలేకరుల అరెస్ట్..

## - కారు,బైక్,రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం - వివరాలు వెల్లడించిన సీఐ నిరంజన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి:-**

విలేకరులాగా చెలామణి అవుతూ అక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరు నకిలీ విలేకరులకు అరెస్ట్ చేసి ఒక కారు,బైక్ రెండు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన చౌడరపు వెంకటరమణ గత కొంత కాలంగా పట్టణంలో కిరణం వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24 తేదీన తన షాప్ మూసివేసి సాతరం గ్రామానికి తన కారులో కొన్ని కిరాణా సామానులు తీసుకొని వెళుతుండగా పట్టణానికి చెందిన రామగిరి కార్తీక్ 95 యూట్యూబ్, మ్యాడవేణి రాజశేఖర్



k24 న్యూస్ చానల్ అనే నకిలీ విలేకరులు కారులో వెంబడించి మండలంలోని వేంపేట శివారులో ఓ పెట్రోల్ బంక్ వద్ద కారును ఆపి మేము విలేకరులమని చెప్పుతు కారులోని వస్తువులను చిందరవందరగా చేసి ఈ వస్తువులు నకిలివి మేము వార్తలు టెలికాస్ట్ చేస్తామని చెప్పి బెదిరించి బలవంతంగా వెంకటరమణ పదివేల రూపాయలు డిమాండ్ చేసి ఫోన్ లాక్కొని 4 వేల రూపాయలు ఫోన్ పే చేసుకుని ఈ విషయాన్ని ఎవరితోనైనా చెబితే చంపేస్తామని బెదిరించగా. వెంకటరమణ భయ పడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుల కోసం వెతుకులాడుతుండగా గురువారం పట్టణ శివారులోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద గుండవేని శేఖర్, రామగిరి కార్తిక్ అని నకిలి విలేకరులు ఇద్దరు పట్టుబడగా వారిని అరెస్ట్ చేసి ఇద్దరు పంచుల సహాయంతో విచారణ జరిపి రిమాండ్కు తరలించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఎవరైనా నకిలీ విలేకరులు ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, కంటి శస్త్ర చికిత్సల థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, డెంటిస్ట్ విభాగం, ఫిజియో థెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవసరమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్ చేసుకున్న రోగులకు అవసరమైన ఫిజియో థెరపీ సేవలను అందించాలని ఇందుకు ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ విభాగాలు సమన్వయంతో పనిచేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మెట్ పల్లి సాయిరాం కాలనీకి చెందిన ఆరే రమేష్(39) దుర్మరణం చెందారు.పని నిమిత్తం మేడిపల్లి నుండి మెట్పల్లికి బండిపై వెళ్తూ అదుపుతప్పి పక్కనున్న చెట్టును ఢీకొని బండరాళ్లపై పడి తీవ్ర గాయాలు అవ్వగా వెంటనే మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలి

- విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలి
- విద్యాలయంలో బోధిస్తున్న తీరు, వంట గది, ఆహార పదార్థాలు, ఆవరణ పరిశీలన
- చిన్న బోనాల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలని టీచర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యాలయం ఆవరణ, కిచెన్ గది, కూరగాయలు, బియ్యం, కోడిగుడ్లు, పండ్ల నాణ్యతను పరిశీలించారు. విద్యాలయం ఆవరణ స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? అని ఆరా తీశారు. మొత్తం 548 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ థెరిసా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులను మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాలయం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సిపిఎం కరీంనగర్ జిల్లా10వ సభల సందర్భంగా ఈరోజు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి కోతిరాంపూర్ లోని సిపిఎం కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వర్ణ వెంకటరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సభకు జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిరంకుశంగా వ్యవహరిస్తుందని, కులాల మధ్య మతాల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ మత కల్లోలాలకు దారితీస్తుందని అన్నారు. దేశంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని దీనికి ప్రధాన కారణం అన్నింటిని జిఎస్టి లోకి తీసుకొచ్చి పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ లోకి తీసుకురాకుండా రోజురోజుకు పెంచుతున్నారని దీని మూలంగా రవాణా రంగంపై ప్రభావం పడి నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ధర్మం కోసం అని సూక్తులు చెప్పే బిజెపి దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ఎద్దేవా చేశారు. బేటి బచావో, బేటి పడావో అంటూనే భారతదేశానికి బంగారు పథకాలు అందించిన మహిళ రెజ్లర్లను బిజెపి ఎంపీ బ్రిడ్జిభూషన్ సింగ్ లైంగికంగా వేధించి, అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నీచ చరిత్ర బిజెపి ప్రభుత్వానిదని అన్నారు. రైతుల ఉద్యమానికి తలొగ్గిన నరేంద్ర మోడీ మీడియా ముందు కన్నీరు కార్చి లిఖితపూర్వకంగా హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్పొరేట్ కంపెనీలక యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా కొత్తగా నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చారని వీటిని రద్దు చేయకపోతే సిపిఎం అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో 10 ఏళ్ల టిఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి చేతులు దులుపుకున్నారని, ప్రయాణికులకు తగిన విధంగా బస్సులు పెంచాలని, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు గ్యాస్ బండపై 500 సబ్సిడీ ఇస్తామని, మహిళలకు నెలకు 2500/-రూపాయలు ఇస్తామని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం కరీంనగర్ జిల్లా మహాసభల్లో గత మూడు సంవత్సరాల ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాలకు భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించే విధంగా మహాసభ తీర్మానాలు చేస్తుందని ప్రజా సమస్యలపై రానున్న మూడు సంవత్సరాలలో పోరాటం చేసే విధంగా మహాసభ తోడ్పడుతుందని అన్నారు. ఈనెల 29, 30 తేదీలలో మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, సుంకరి సంపత్,ఎడ్ల రమేష్, శీలం అశోక్, వెలమారెడ్డి రాజిరెడ్డి, జి.రాజేషం,నరేష్ పటేల్,మక్కపల్లి పూజ, నాయకులు పున్నం రవి, సిహెచ్ భద్రయ్య, గుండేటి వాసుదేవ్,వడ్ల రాజు,మాతంగి శంకర్,రాయికంటీ శ్రీనివాస్, శ్రీరాముల నారాయణ,కనకం దుర్గాప్రసాద్,పుల్లెల మల్లయ్య,గాజుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

## - బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొ ంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో బీసీలను మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు వేణు గణేష్ పాల్గొన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనను విజయవంతం చేయండి

## - జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు

**సూర్య కొత్తపల్లి**

శనివారం నుండి సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కొత్తపల్లిలో జరగబోయే విజ్ఞాన ప్రదర్శనను జయప్రదం చేయాలని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు తెలిపారు కౌంటర్ ఇన్చార్జులు వివిధ నిర్వహణ కమిటీలతో పార్టీ అంశాలలో సమావేశం నిర్వహించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకు నిర్దేశించిన కౌంటర్లు రిపోర్టు చేయాలని అన్నారు. మధ్యాహ్నం పిల్లలతో సహా భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు రాత్రిపూట పిల్లలు బస చేసే పిల్లలతో ఉపాధ్యాయులు ఉండాలని అన్నారు శనివారం విజ్ఞాన ప్రదర్శన ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది ఇన్స్పైర్ అవార్డులు ప్రదర్శనలు పాల్గొని బాధ్యులు ఉదయం రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారులు జైపాల్ రెడ్డి, డి సి ఈ వీ కార్యదర్శి వారం సతీష్ కుమార్, మండల విద్యాధికారి ఎండి అజీమ్,ఇతర అధికారులు ఎన్ .శ్రీనివాస్ ఆంజనేయులు అనంతచార్య తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' లో ఆపరేషన్ చబుత్ర

## -అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు

## -సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా అర్ధరాత్రి సమయంలో స్థానిక వన్ టౌన్ పోలీసులు ఆపరేషన్ చబుత్ర లో భాగంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ మేరకు గురువారం రాత్రి 11 గంటల నుంచి 12.30 గంటల వరకు మోటార్ సైకిళ్ల పై తిరుగుతూ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలోని పుర వీధుల్లో గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ యువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కారణం లేకుండా రోడ్లపై తిరుగుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చి మరోసారి అకారణంగా రోడ్లపై కనిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్యాక్స్ ఆధ్వర్యంలో పేదలకు కుట్టు మిషన్ల పంపిణీ

**సూర్య, చొప్పదండి**




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో క్రిబ్ కో ఎరువుల కంపెనీ వారు మూడు కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు.సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి, క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ నాయుడు చేతులు మీదుగా ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి మాట్లాడుతూ క్రిప్కో కంపెనీ వారు చొప్పదండి సహకార సంఘాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే శుక్రవారం నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపి చేశామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రిబ్ కో కంపెనీ కేవలం ఎరువులు అమ్మడమే కాకుండా సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తుందని తెలిపారు. సొసైటీ ఇదివరకే 25 వేల రూపాయల విలువగల వాటర్ కూలర్,50 వేల రూపాయల విలువగల కుర్చీలు, ఇంతకుముందు పశువులకు హెల్త్ క్యాంపులు రైతులకు కూడా హెల్త్ క్యాంపులో నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారని తెలిపారు. రైతులు కూడా క్రిబ్ కో ఎరువుల వాడాలని వాటిద్వారా కంపెనీకి వచ్చిన లాభాలు ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తారని దీనివల్ల మన డబ్బు తిరిగి మనకే చెందుతుందని తెలిపారు. ఈ కార్యమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# దీక్షా దివాస్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**

అల్లునూరులో శుక్రవారం జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దీక్షా దివాస్ కార్యక్రమం తెలంగాణ ప్రజలు మర్చిపోలేని ముఖ్యమైన ఘట్టమని, ఆనాడు అలుగునూర్ లో జరిగిన ఆ సంఘటనతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకురార్పణ జరిగి పునాదులు పడ్డాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, సంఘం ఐలయ్య లతో పాటు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

# సీఎం కప్ రాష్ట్ర పోటీలు కరీంనగర్ లో నిర్వహించాలి

## - మంత్రి పొన్నంకు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చీఫ్ మినిస్టర్ కప్ 2024 రాష్ట్రస్థాయి యోగా పోటీలు కరీంనగర్ లో నిర్వహించాలని తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రిని చిగురుమామిడిలో పలు క్రీడా సంఘాల బాధ్యులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు హుస్నాబాద్ వేదికగా, రెజ్లింగ్ హనుమకొండలో నిర్వహించాలని కోరారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవితో మాట్లాడి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు మూడు జిల్లాలలో నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, కబడ్డీ సంఘం సభ్యులు కృష్ణ యాదవ్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఎం సమ్మయ్య లు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన సుజిత్ రావు

**సూర్య మెట్‌పల్లి:-**

నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు.శుక్రవారం మెట్ పల్లి లోని ఆయన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను 12 మంది లబ్ధిదారులకు రూ 6 లక్షల 25 వేల 4 వందల 78 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదా రులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయక మిటీ చైర్మన్ కూన గోవర్ధన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,కల్లెడ గంగాధర్,యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,నిమ్మల రాజు తదితరులు ఉన్నారు.



# రజకులు అన్ని రంగాల్లో రాణించాలి

## - నవాబుపేటలో రజక సంఘం కమిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రజక కమ్యూనిటీ హాల్ భవనమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవం చేశారు.రజకులు అన్ని రంగాల్లో రాణించాలని రజకులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, అనంతరం రజక సంఘం నాయకులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘము రాష్ట్ర అధ్యక్షులు బస్వారాజు శంకర్, ఉపాధ్యక్షులు గంపల శ్రీనివాస్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,రజక సంఘము అధ్యక్షు లు వరుకొలు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు వరుకొలు తిరుపతి,గౌరవ అధ్యక్షులు పున్నం నర్సయ్య,సంఘము సభ్యులు వరుకొలు సారయ్య, కనుకయ్య, ఐలయ్య,వరుకొలు బాలయ్య,పోచయ్య, కొమురయ్య, పున్నం ఆశయ్య, వరుకొలు కనుకయ్య, వెంకటేష్ రవీందర్, చంద్రయ్య, పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడారంగం పట్ల ఆసక్తి ఉండాలని, క్రీడలతో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, సీనియర్ హాకీ క్రీడాకారులు కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి అండర్ 14 సంవత్సరాల బాలబాలికలకు హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ఉమ్మడి పది జిల్లాల బాలబాలికల 20 జట్లు హాజరయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు, యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తులో పోలీసు ఉద్యోగాలను సాధించు కోవడం సులువుతుందన్నారు. క్రీడాకారులు ఆయా రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి మరిన్ని పథకాలను సాధించాలని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో హుజురాబాద్ పేరు ప్రఖ్యాధులను నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందడంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి యువత క్రీడాకారులు ఎప్పుడూ చురుగ్గా ఉంటారని పేర్కొన్నారు. ఉదయం నుండి పాఠశాల మైదానంలో బాల బాలికలకు వేరువేరు కోర్టులో క్రీడలు నిర్వహించారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు బాలికల పాఠశాల, ఉన్నత పాఠశాలలో వసతి ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు, కోచ్ లకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, హాకీ క్లబ్ జిల్లా కార్యదర్శి బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎంఈఓ బి. శ్రీనివాస్, జన్ కో వైస్ చైర్మన్ సబ్బని వెంకట్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, నాగార్జున సీడ్స్ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు గోపాల్, ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య, క్రీడల కన్వీనర్ ఏముల రవికుమార్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుడ్డేల్లుల సమ్మయ్య, పుల్ల పవన్ కుమార్, భూసారపు శంకర్, ఉమామహేశ్వర్, చింత శ్రీనివాస్, చిరుత శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, సాదుల శ్యాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### మొదటి రోజు క్రీడల విజేతలు....

గర్ల్స్ విభాగంలో నిజామాబాద్ వర్సెస్ ఖమ్మం మ్యాచ్ లో 11 గోల్స్ చేసి విజయం సాధించింది. వరంగల్ వర్సెస్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో రసవత్తరంగా సాగి డ్రా గా ముగిసింది. మహబూబ్ నగర్ వర్సెస్ కరీంనగర్ మ్యాచ్ లో మహబూబ్ నగర్ ఒక గోల్ సాధించగా కరీంనగర్ 2 గోల్స్ చేసి విజయం సాధించింది. మెదక్ వర్సెస్ రంగారెడ్డి తో జరిగిన మ్యాచ్ లో రంగారెడ్డి ఏడు 7 - 0 తో విజయం సాధించింది. నిజామాబాద్ వర్సెస్ అదిలాబాద్ తో జరిగిన మ్యాచ్ లో 7 - 0 నిజామాబాద్ విజయం సాధించింది.



# వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కోర్కల్, నర్సింహులపల్లి గ్రామంలోని గుట్టపై లక్ష్మి నర్సింహ స్వామి కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యములో శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పట్టు వస్త్రాలు సమర్పించగా వేద పండితుడు వేణుగోపాల చారి వేదమంత్రోచరణలతో డప్పు వాయిద్యాల నడుమ వందలాది మంది భక్తుల నడుమ కళ్యాణం వైభంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సంగ సమ్మయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీధర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మర్రి శ్రీధర్ తో పాటు గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకుల, కేజీబీవీ, పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

## - అను మల్ల చంద్రమౌళి కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్

**సూర్య కొత్తపల్లి**

ప్రభుత్వ గురుకుల ,కేజీబీవీ పాఠశాలల్లో ఇటీవల కాలంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు న్యాయమైన విధంగా పౌష్టిక ఆహారం అందజేయాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా విద్యార్థిని విద్యార్థులు గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

# ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పట్ట భద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండల లోని భూపతిపూర్ గ్రామానికి చెందిన ఏం. డి. మహబూబ ,సోమ అపూర్వ, గంగరాజాం,సోమ హేమలత కీ చెందిన సి. ఎం.రిలీఫ్ చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగింది అని అన్నారు.నిధుల కొరతతోనే ఆలస్యం అవుతుందని,గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంవత్సరానికి 60 వేల కోట్ల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని,బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా రుణమాఫీ చేయలేదు అని ఆయన అన్నారు. మోడీ మాటలే తప్ప రైతాంగానికి రుణమాఫీ చేద్దామన్న మనసు రాదు అని,ఆదాని,అంబానీ పెద్దపెద్ద వ్యాపారస్తుల రుణాలు మాఫీ చేస్తారు కానీ రైతాంగానికి రుణమాఫీ చేయరు అని ఆయన అన్నారు.2 కోట్ల 10 లక్షల 15 వేల రూపాయలు 278 సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ తో గుర్తింపు బడిన వైద్యం పది లక్షల రూపాయలు దాకా ఉచితంగా సేవలు పొందవచ్చు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేసింద నీ,గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సహాయం అందిస్తుంద నీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రాయికల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజి రెడ్డి,తంగేళ్ల రమేష్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్,మధు, సాయి ఇతర హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ చెరుకు పంట దగ్ధం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల రేగుంట వంతెన సమీపంలో గ్రామానికి చెందిన నేముల్ల స్వామి రెడ్డి,సంకూరి రాజారెడ్డి, సోమనారాయణరెడ్డి ల చెరుకు తోటలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయాయి. మండలంలో అగ్నిమాపక కేంద్రం లేనందున జగిత్యాల నుండి వచ్చేసరికి భారీ ఆస్తి నష్టం జరిగిందని,మండలంలో అగ్నిమాపక కేంద్రము ఉంటే ఆస్థి నష్టం తక్కువ జరిగేదని గ్రామ నాయకులు సామల్లా వేణు,కొల్లూరి వేణు,సోమ అంజిరెడ్డి అన్నారు.

# యుటిఎఫ్-ఎంజెపి బీసీ రెసిడెన్షియల్ జిల్లా కమిటీ ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

టీఎస్ యుటిఎఫ్ - మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,ప్రధాన కార్యదర్శి కె ఎఫ్ జావేద్ ఆధ్వర్యంలో ఎన్నుకోనైనది.జిల్లా అధ్యక్షులుగా ఎం.శ్వేత (పిజిటి గంగాధర)ప్రధాన కార్యదర్శిగా ఏ.సునీత (జెఎల్ ఎల్ఎండి) ఉపాధ్యక్షులుగా ఈ. స్వరూపారాణి (జేఎల్ ఎల్ఎండి),కోశాధికారిగా బీ.మంగారాణి (జె ఎల్ ఎల్ఎండి),జాయింట్ సెక్రటరీగా ఈ.నరేష్ (టిజిటి విట్స్),ఆర్గనైజింగ్ సెక్రటరీగా టీ.కార్తిక్ (జేఎల్ విట్స్) కల్చరల్ సెక్రటరీ ఈ.రజిత (జెఎల్ ఎల్ఎండి) కార్యనిర్వాహక సభ్యులుగా బి.అనూష (పిజిటి కరీంనగర్ టౌన్),కే. కవిత(జేఎల్ విట్స్) ఎం.శ్వేత (జెల్ గంగాధర)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





# ఫోక్సో కేసులో నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ 2000 జరిమాన

**సూర్య జగిత్యాల**

పేగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను లైంగికంగా వేదించిన ఎదుల ప్రభాకర్‌ఏ ప్రవీణ్ కు 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ 2000 జరిమాన విధిస్తూ జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ శుక్రవారం తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామక్రిష్ణ రావు, ఎస్సై లు నవత, రవికిరణ్, సిఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయోవృద్ధుల ఫిజియోథెరపీ సేవా కేంద్రం అందించే సేవలను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఉచిత వయోవృద్ధుల ఫిజియోథెరపీ సేవా కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. ఆపరేషన్ జరిగిన వారికి, దీర్ఘకాలిక నొప్పుల బారిన పడిన వారికి, పక్షవాతం డిస్క్ సమస్యలు ఉన్నవారు సేవ కేంద్రం అందించే సేవలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్యాయత్నం

## - చికిత్స పొందుతూ మృతి

**సూర్య కోనరావుపేట**



అప్పుల బాధతో ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... నాగారం గ్రామానికి చెందిన దూస సత్యనారాయణ,కవిత దంపతులకు కుమారుడు దూస వెంకటేష్ (34) వేములవాడలో బట్టల షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వెంకటేష్ కు స్థానికంగా ఉపాధి లేక అప్పులు కావడంతో అప్పులు తీర్చేందుకు గల్ఫ్ దేశం వెళ్లాడు. అక్కడ పని సరిగా లేక ఆరు నెలల క్రితమే ఇంటికి వచ్చాడు. దీంతో సుమారు 8 లక్షల వరకు అప్పులు అయ్యాయని బట్టల షాపులో పనిచేస్తే జీతం కుటుంబ పోషణకి సరిపోవడం లేదని అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 22న వేములవాడ మండలం కోనాయపల్లి శివారులో గడ్డి మందు తాగాడు. విషయాన్ని బంధువులకు మెసేజ్ పెట్టడంతో కుటుంబ సభ్యులు వెంకటేష్ ను ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. ఈ క్రమంలో వెంకటేష్ వారం రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య సంధ్య ఇద్దరు కూతుర్లు నయన శ్రీ, నిత్యశ్రీ లు ఉన్నారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి ఒక్క రైతు వినాలి

**- రైతు వేదికలకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి - జిల్లాలో రైతులందరికీ రుణమాఫీ అవుతుంది**

**- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శనివారం మహబూబ్ నగర్ లో రైతు పండుగ సదస్సును పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని, జగిత్యాల జిల్లాలో ఎంపిక చేసిన రైతు వేదికల ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి ఒక్క రైతు వినాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎంపిక చేసిన రైతు వేదికలకు రైతులంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా వినాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ప్రణాళికలు ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలిపారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, ఇందు కోసమే మహబూబ్ నగర్ లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు విక్రయించిన 72.101.మెట్రిక్ ధాన్యానికి రైతులకు 645.28. కోట్ల డబ్బులు చెల్లించామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత 35541 మంది రైతులకు 188.36 కోట్లు,



రెండో విడుత 17903 రైతులకు 169.11 కోట్లు, మూడో విడుద కింద ,12526 మంది రైతులకు 155.33 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 65,970 మంది రైతులకు 512.81 కోట్ల రుణమాఫీ జరిగిందని చెప్పారు. జిల్లాలో వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేకపోయినా, సాంకేతిక కారణాల వల్ల డబ్బులు పడని రైతుల నుండి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు స్వీకరించారని పేర్కొన్నారు. వివిధ కారణాలతో 19,464 మందికి రుణమాఫీ జరగలేదని వీరితోపాటు రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. వీరి నుండి కూడా అధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రుణమాఫీ జరగని రైతులందరికీ త్వరలో రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిల్లాలో రుణమాఫీ జరగని రైతులందరికీ రుణమాఫీ అవుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 75% మంది రైతులకు రుణమాఫీకి అర్హత ఉందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా కలిపితే 75% మంది రైతు సోదరులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. రైతులందరికీ రుణమాఫీ జరిగేలా శాయా శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే ఉన్నదని, రైతుల కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు. మహబూబ్నగర్ లో జరిగే ముఖ్యమంత్రి సభకు సంబంధించిన ప్రసంగాన్ని ఎంపిక చేసిన రైతు వేదికల వద్ద ప్రతి ఒక్క రైతు వినాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, డీఎస్ఓ, జితేందర్ రెడ్డి, డి ఎం ఓ, జితేందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై అధికారులు, ఎల్డీఎం రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్ పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కృషి భవనంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై డిప్లమా కోర్సు శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. 40 మంది డీలర్లకు సంవత్సరం పాటు వారానికి ఒకరోజు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని




నమ్ముతారని, అందువల్ల రైతుల ద్వారా డీలర్లకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి తెలియజేస్తామన్నారు. వారు రైతులకు సూచిస్తారని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమని అన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు. సొంత లాభం కోసం కొంతమంది డీలర్లు రైతులను మోసగిస్తూ నాసిరకం ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నారని అన్నారు. దీనివల్ల రైతు కుటుంబం 6 నెలల శ్రమ వృధా అవుతుందని ఆవేదన చెందారు. విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, ఆత్మా పీడీ చత్రు నాయక్, డిహెచ్ఓ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు మధుకర్, మహేష్, రైతు శిక్షణా కేంద్రం అధికారి మమత, స్రవంతి పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారులతో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల అర్బన్ ఫారెస్ట్ అంబారిపేటలో నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా రెండు కోట్లతో అర్బన్ ఫారెస్ట్ లో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఖర్చు కాగా మిగిలిన నిధులతో ప్రజలకు అవసరమైన సదుపాయాలు,టాయిలెట్లు, డస్ట్ బిన్ లు,ప్లాస్టిక్ రహితం గా సూచించే బోర్డు లు,పాదచారులకు అవసరమైన ట్రాక్,వాచ్ టవర్ పెయింటింగ్,తదితర అంశాల పై చర్చించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ వో రవి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి, ఎఫ్ ఆర్ వో పద్మ రావు, డి ఆర్ వో శ్రీనివాస్,అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రతిభ పోటీలు

**సూర్య పెగడపల్లి**

ప్రపంచ గణిత మేధావి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల స్థాయి మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి సులోచన గణిత శాస్త్ర పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శివాని, అకిరా భార్గవి, రమ్య, సాహిత్య, నవ్యలకు బహుమతులు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, భారతి, ఉపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య, అశోక్ శ్రీనివాస్, పరమేశ్వర్, సుప్రియ, శివ జ్యోతి, సంగీత, శ్రీధర్, నవీన్, రమేష్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలి

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ ఐఎంఏ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం రక్త దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐ ఎం ఏ నూతన కార్యవర్గం ఉత్సాహం గా సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయం అన్నారు. దూర ప్రాంతాల వారికి, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవా కార్యక్రమాలతో అండగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దాతలు,నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అధ్యక్షులు డా. హేమంత్,కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా. సుధీర్,డా. నాగరాజు,వైద్యులు,రక్త దాతలు,తదితరులు, పాల్గొన్నారు.

## సెలబస్ లో మార్పులు జరగాలి

**- స్టేట్ టీచర్స్ యూనియన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పదవ తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానం రద్దుచేసి వంద మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నందున దానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాల సెలబస్ లో కూడా మార్పులు చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం ధర్మపురి మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పెంచడానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలలో కూడా మార్పులు జరగాల్సిన అవసరం ఉందని, సీసీఈ బోధన విధానంలో పూర్తిగా కృత్యాధార బోధన వల్ల సమయం వృధా కావడం , విద్యార్థులు ఇంటర్నెట్ కి అలవాటు పడటం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. గణితం , భౌతికశాస్త్రం, జీవశాస్త్రం , సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలలో అనవసరపు పాఠాలు , అంశాలు చాలా ఉన్నాయని, విద్యార్థికి సైతం భారంగా పరిణమించాయని అన్నారు. యూనిట్ల సంఖ్యను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి విద్యార్థి పెడదారి పడుతున్న సంఘటలు ఎన్నో జరుగుతున్నందున నైతిక విద్య , వ్యాయామ ఆరోగ్య విద్య , జీవన నైపుణ్యాల విద్య వంటి వాటిపై ప్రత్యేక పాఠ్యపుస్తకాలు రూపొందించి ప్రత్యేక ఉపాధ్యాయుల నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, గుండెల నరేష్ , బండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పేద యువతి పెళ్ళికి చేయూతలి

## కుంకుమళ్ళ నరేందర్ - అనిత దంపతుల దాతృత్వం.

**- 14 వేల రూపాయల విలువైన పెండ్లి వస్తువులు అందజేత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన"మానస" అనే తండ్రి లేని పేద యువతి వివాహానికి కావాల్సిన పద్నాలుగు వేల రూపాయల విలువైన ముఖ్యమైన వస్తువులు అందించి తమ దాతృత్వం చాటుకున్నారు జగిత్యాలకు చెందిన దంపతులు కుంకుమల్ల నరేందర్ అనిత దంపతులు. ప్రతి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకు వచ్చి వీలైన సహాయం అర్థించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించిన భక్తులు నరేందర్ – అనిత ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం, చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, 25KGs బియ్యంను శుక్రవారం అందచేయడం అందించారు. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ , సామ సునీల్ , పిప్పరి ఆంజనేయులు , రాజశేఖర్ , హన్మాండ్లు , శ్రీకాంత్ , మహిళా సభ్యులు శ్రీలత, రజిత , లక్ష్మి , సుపద , నాగరాణి , భాగ్యలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రైతులకు పండుగ

**- సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప - గతంలో కంటే అధికంగా వడ్ల కొనుగోలు**

**- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ - రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలోని ప్రజాపాలనలో రైతులకు వ్యవసాయం పండుగ అయిందని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూపా తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీ పాలకవర్గ తొలి సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ వెలుమల స్వరూప మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 28,29 ,30 తేదీలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్లో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో రైతులకు అవసరమైన వస్తువుల ప్రదర్శన జరుగుతోందని తెలిపారు. ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలోని రైతులందరినీ ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గతంలో కంటే అధికంగా రైతుల నుంచి వడ్లను కొనుగోలు చేశామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. క్వింటాలు వడ్లకు 2,300 మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రెండు లక్షల 50 వేల క్వింటాళ్ల వడ్లను రైతుల నుంచి స్వీకరిస్తే,ఈసారి ఇప్పటికే రెండు లక్షల 47 వేల క్వింటాళ్లు పైగా ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించామని, మరో 20 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన మూడు రోజుల్లో రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనదేనన్నారు. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి వేసుకోవడమే అంటూ రైతులను బెదిరించారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరి పండించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది అన్న విషయాన్ని గర్వంగా చెబుతున్నామన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు వస్తుందంటూ బిఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు చేసిన ప్రచారాలన్నీ బూటకమైన తేలిపోయాయని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లేకుండానే మిడ్ మానేరు డ్యాం 27 టీఎంసీల నీటి నిల్వతో నిండుకుండలా ఉందన్నారు. రాబోయే రబి సీజన్లో కూడా రైతులు భూగర్భ జలాలు పెరగడంతో మంచి దిగుబడులు సాధిస్తారని ఆశాభావం ఆమె వ్యక్తం చేశారు. సిరిసిల్ల పరిధిలో మూడు పాడి పశువులు కానీ, 20 గొర్రెలు కానీ ఉన్న రైతులకు 80 వేల రూపాయలతో షెడ్డు నిర్మించుకునేందుకు ప్రభుత్వ పథకం ప్రవేశపెట్టిందని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింహం, డైరెక్టర్లు ఎండి కాజా, దుబాల వెంకటేశం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్ కు సన్మానం

**- సన్మానించిన కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు**

**- మేదరి సంఘాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**సూర్య వేములవాడ**



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను వారి నివాసంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు మధిర రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేదరి కులాన్ని పాలకులు గుర్తించలేదని, గత ప్రభుత్వాలు సంచార జాతులుగా గుర్తించబడ్డ మేదరి కులాన్ని పట్టించుకోకపోవడం, రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించకపోవడం చాలా బాధాకరమని, ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మేదరి ముద్దుబిడ్డ రాకేష్ ను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయమని, మేదరి కులాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపి రెడ్డి లచ్చయ్య మాట్లాడుతూ వెనుకబడిపోయిన మేదరి కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడంతోపాటు, మేధరులను అన్ని రంగాల్లో ఆదుకోవాలని, వేములవాడ పట్టణంలో మేదరి కులానికి సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, కరీంనగర్ నగర అధ్యక్షులు ఏకుల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిలువేరి సత్యనారాయణ, కొత్తపల్లి మండల అధ్యక్షులు మదిరె గంగాధర్, జిల్లా కోశాధికారి పర్ల రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సూరినీడ బాలయ్య, పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య, పట్టణ కోశాధికారి ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా శ్లోక కంఠస్థ పోటీలు

**సూర్య- కోరుట్ల**

తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కోరుట్ల లోజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆరవ అధ్యాయము లోని 47 శ్లోకాలు విద్యార్థులంతా కంఠస్థం చేసి ఈ పోటీలలో పాల్గొన్నారు. సుమారు జగిత్యాల జిల్లాలోని10 పాఠశాల విద్యార్థులు వివిధ గ్రామాల నుండి ఈ పోటీల్లో పాల్గొన్నారు. మురళి మని చరణ్ చిన్నూరి మమత నాగారపు దీక్ష ప్రథమ ద్వితీయ ద్వితీయ బహుమతులు పొందారు. జూనియర్ విభాగంలో జూనియర్ విభాగంలో సురుకుట్ల చరిత , భోగ మనుశ్రీ , కొక్కెర హారిక ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందారు. అదేవిధంగా 18 అధ్యాయాలు700 పూర్తిగా కంఠస్థం చేసి ఎక్కడ అడిగితే అక్కడ శ్లోకాలు 18 సంవత్సరాలు పైబడిన వారికి జరిగిన పోటీలలో మహిళా మణులు పాల్గొని కనులకు వింపుగా శ్లోకాలు వల్లి వేశారు. విద్యార్థులు అందరూ కూడా ఆశ్చర్య చకితలు అయ్యారు. పోలా హిమబిందు, ఆమెటి వనమాల కంచర్ల లత ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందారు. జూనియర్ విభాగంలో ఆమెటి శ్రీరామ్ అద్భుతంగా 700 శ్లోకాలు చెప్పి అందరిని అబ్బురపరిచారు .వచ్చిన అతిథులు ఆమెటి శ్రీరాముని అభినందించారు .ఈ పోటీలకు న్యాయ నిర్ణీతలుగా ప్రముఖ కవి బట్టు హరికృష్ణ , గీత సత్సంగ్ మెట్పల్లి ఉపాధ్యక్షులు మర్రి భాస్కర్, గీత సత్సంగ్ కోరుట్ల ఉపాధ్యక్షులు చిట్టి పల్లి శంకర్, జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ ,జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు భాస సుమలత ,టీటీడీ ధర్మాచార్యులు ,మంచాల జగన్, న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు . విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ రెడ్డి ,కృష్ణమూర్తి తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి సస్పెన్షన్

**సూర్య మల్లాపూర్**

మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిని జిల్లా విద్యాధికారి గురువారం సస్పెండ్ చేసారు. కొత్తదామరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ తన తోటి మహిళా ఉపాధ్యాయురాలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన విషయంలో ఉపాధ్యాయుడి తీరుపై అప్పట్లో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వరకు వెళ్లింది. కాగా ఎంతకీ తన ప్రవర్తన మారకపోవడంతో ఇటీవల మహిళా ఉపాద్యాయురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.

# రైతులను మోసం చేసింది, బీఆర్ఎస్ ప్రభుత్వమే

**- కాంగ్రెస్ నాయకుడు అంకం ప్రకాష్**

**సూర్య కోరుట్ల రూరల్**



గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రుణ మాఫీ పథకం అందని రైతులెందరో ఉన్నారని, కోరుట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకం ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ ఇచ్చాం అని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎందుకు రుణ మాఫీ కాలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కోరుట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోనే 137 మంది రైతులకు 1 కోటి 46 లక్షల రూపాయల పైచిలుకు రుణ మాఫీ జరుగలేదని అంకం ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ సర్కార్ పనిచేస్తుంటే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ప్రచారం చేయడం సమంజసం కాదని ప్రకాష్ సూచించారు.రైతు సంక్షేమం కోసం నిబద్ధతతో అన్ని పార్టీల నాయకులు పని చేయాలనీ ప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

**BRSV ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో**

# ఘనంగా దీక్షా దీవస్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేసీఆర్ ఆమరణ నిరహార దీక్ష కు కరీంనగర్ నుండి బయలుదేరి వెళ్లి కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ని గుర్తు చేసుకుంటూ నవంబర్ 29 దీక్షా దీవస్ సందర్భంగా స్థానిక శాతవాహన విశ్వ విద్యాలయంలో గేట్ ముందు కేసీఆర్ కి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లను పంచి పెట్టి సంబరాలు నిర్వహించారు. కూరగాయలు అమ్మే వారికి, ఆటో లో వెళ్ళే ప్రజలకు సీట్లను పంచి పెట్టి కేసీఆర్ యొక్క విశిష్టతను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వెళ్లిన రోజును దీక్షా దీవస్ గా గత 2009 తరవాత నుండి BRSVఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా దీక్షా దీవస్ ను జరుపుకుంటున్నాము అని దానిలో భాగంగా ఈ రోజు స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయ BRSV ఇంఛార్జ్ చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ లో ఈ దీక్షా దీవస్ ను జరుపుకున్నం అని కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు కాకుండా 10 సంవత్సరాలు ఉద్యమకారుడే పరిపాలనా దక్షుడు అయ్యి అత్యున్నత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఉంచాడని , ఇప్పుడు ప్రజలు మార్పు పేరుతో చేసిన చిన్న తప్పుధంతో సంవత్సర కాలంలోనే ప్రజలు కేసీఆర్ మళ్ళీ మాకు కావాలి తన సంక్షేమ అభివృద్ధి ఫలాలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు , మా అందరి ఆదరాబి,మానాలతో కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆ దేవుడు నీ కోరుకుంటున్నామని అన్నారు. కేసీ ఆర్ త్యాగాలను సంక్షేమ ఫలాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో BRSV సీనియర్ నాయకులు బందారపు అజయ్ కుమార్ గౌడ్ ,శాతవాహన యూనివర్సిటీ ఇంఛార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర BRSV అధ్యక్షులు బొంకూరి మోహన్, వడ్లకొండ పరశరామ్ గౌడ్, మొగిలి గణేష్ , ఎదుల్ల జితేందర్, సాయి కృష్ణా యాదవ్ , శనిగరపు సతీష్, గుర్రం మహేందర్, సుమలత , శ్రీలత , రాధ , తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కోనరావుపేట మండల కేంద్రంలో 44 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**
**- మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్లో మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విప్ మాట్లాడతు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చదువుతోపాటు ఆటల్లో రాణించేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆటలు దేహదారుడ్యానికి, మనోవికాసానికి దోహద పడతాయాని అన్నారు .అనంతరం ఇటీవల మరణించిన గజ్జెల అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయానిధి నుండి మంజూరైనా చెక్కులను



కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 14 లక్షల 30 వేల విలువగల 44 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్స తీసుకునే వారికి ఎల్ఓసిలను మంజూరు చేపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు గొట్టే రుక్మిణి, గోపాల్,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకటేశ్వర్లు, అజీమ్, బాశెట్టి నాగరాజు, లింబయ్య, ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నర్సింహా చారి,నాయకులు బందెల సదానందం, రాస రవీందర్,అవదూత శ్రీధర్,బొర్ర రవీందర్, సల్లా కార్తీక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.







## 192 రైతులకు బోనస్ రూ.57.35 లక్షల చెల్లింపు

**- మండల వ్యవసాయ అధికారి బండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సన్నవడ్లకు కనీస మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని,ఈ మేరకు చెల్లింపులు ప్రారంభమయ్యాయని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఈ సీజన్ లో పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 8,280 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 192 మంది రైతులకు బోనస్ ధర కింద రూ.57.35 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. రైతు రుణ మాఫీ పథకం కింద మన మండలంలో 2377 ఖాతాలో రూ.16.32 కోట్లు జమ అయ్యాయని ఆయన తెలిపారు.అయితే కొన్ని సాంకేతిక కారణాలతో 718 రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మాకు మూడు నెలలపాటు సమయం పట్టింది,ఈ ప్రక్రియ పూర్తి కావడంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్‌ను త్వరలోనే మిగతా వారికి జమ అవుతుందన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలో పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులు 25 రోజులు సమ్మె చేసిన సందర్భంగా శిబిరాన్ని సందర్శించి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక నెలలోపు మీ సమస్యల్ని ఛాయ తాగి వచ్చే అంత లోపు పరిష్కరిస్తానని మాకు స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని మండల అధ్యక్షులు సుందరగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంగమ్ జిల్లా జాక్ ప్రెసిడెంట్ తిప్పని తిరుపతి జాక్ నాయకులు బాలసాని వెంకటేశం సిఆర్పి సంఘం అధ్యక్షులు కుంభాల సుధాకర్ జిల్లా సీసీవో సంఘమ్ అధ్యక్షులు రహిమోద్దీన్ మెసెంజర్ అధ్యక్షులు మామిడాల సంపత్ మిస్ కో ఆర్డినేటర్ ల సంగం ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ ఐ ఈ ఆర్ పి లు సంధ్యారాని రజని. శ్రీలత పి టి ఐ ల సంగం జిల్లా అధ్యక్షులు పిల్లి రమేష్ ఫిట్ట భాస్కర్ కోల నాగరాజులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కాదది, తెలంగాణను దివాలా తీయించిన దివాస్

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కెసిఆర్ ఖమ్మం దీక్షలో నిమ్మ రసం తాగితే కదా ఓయూ విద్యార్థులు మీపై తిరగబడి మరో తెలంగాణ ఉద్యమానికి తెరలేపారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులను అడ్డం పెట్టుకొని రాజ్యమేలిన ఘనత కెసిఆర్ కేటీఆర్‌లకే దక్కిందన్నారు.అధికారుల ఆటలు సాగవని ప్రజాస్వామ్యంగా ప్రజలకు సేవ చేసే వారు ఇక్కడ ఉండాలని లేకపోతే వెళ్లిపోండి అని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన దీక్ష దివాస్ కాదని అది తెలంగాణ దివాలా తీయించిన దివాస్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడో చచ్చిపోయిందని దొంగ దీక్షలు చేస్తే ప్రజలు గమనించరని అన్నారు.ఖమ్మం దీక్షతోనే కేసీఆర్ నిమ్మరసం తాగితే అప్పుడే కదా ఓయూ విద్యార్థు లు తిరగబడి మరో తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు అండగా నిలవాలని,కేటీఆర్ మాట్లాడే మాటలకు ఎవరు భయపడరని,కేటీఆర్‌కు అడుగులకు మడుగులొత్తే అధికారులు ఉంటే వెంటనే వారి ప్రవర్తన మార్చుకోవాలని కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చోప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు,ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి,కాముని వనిత, కల్లూరి చందన, ఆడెపు చంద్రకళ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

## కమాన్ పూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా కుక్క రవి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీని మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయ ప్రాంతంలో గల కళ్యాణ మండపంలో ఇన్చార్జి సిరిసిల్ల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నియమించడం జరిగింది. కమాన్ పూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులుగా కుక్క రవీందర్, ఉపాధ్యక్షులుగా కల్లేపల్లి నర్సింగం, పొట్ల శంకర్, ఆవునూరి ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా చెప్పుకుంటే సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా దబ్బెట సంతోష్, గొట్టి నరసయ్య, ప్రచార కార్యదర్శిగా దామెర దేవయ్య, కోశాధికారిగా పులిపాక శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చిప్పకుర్తి శివలింగం, వడ్డేపల్లి ఎల్లయ్య, చిప్పకుర్తి రాజకుమార్, ఆవు నూరి నర్సయ్య, సలహాదారులుగా నక్క శంకర్, మల్లారపు అరుణ్ కుమార్‌లు నియమితులైనట్లు వెల్లడించారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నివారణ తప్ప నిర్మూలన లేని వ్యాధి ఎయిడ్స్ అని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం, ఎయిడ్స్ తో మరణించిన వారిని స్మరించడం కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ఎయిడ్స్‌డేను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఎయిడ్స్ దినోత్సవాన్ని సంగటి తంగా పని చేద్దాం హెచ్ఐవి నియంత్రణలో సాధించిన పురోగతిని నిలుపు కుందాం మరియు వేగవంతం చేద్దాం. అనే థీమ్‌తో ఎయిడ్స్ డే రోజున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎయిడ్స్ మహ మ్మారి లేని సమాజాన్ని నిర్మించేందుకు అన్ని వర్గాలవారు తమవంతుగా కృషి చేయాలని జిల్లాను ఎయిడ్స్ రహిత జల్లాగా తీర్చిదిద్దేందుకు ముందు కు సాగాలని అన్నారు. ప్రజల్లో అవగాహనతో కల్పించడం ద్వారా హెచ్ఐవి కేసులు తగ్గించవచ్చని ఇందుకోసం పలు ఎన్జీవో సంస్థలు ఎనలేని కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యాధితోకినవారు ఏ ఆర్ టి కేంద్రాల్లో ఇచ్చే మందులు వాడడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు.

## రైతు సంక్షేమమే...రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కమాన్పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాల యం ముందు శుక్రవారం పలువురు బోనస్ పొందిన రైతులతో కలిసి రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ రైతుల మన్ననలు పొందుతుంద న్నారు. ఇప్పటికే దాదాపు 80% మందికి రైతులకు రుణమాఫీ జరగగా త్వరలో మిగిలిన 20 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సన్న రకాల ధాన్యాల కు క్వింటాలుకు రూ, 500 చొప్పున బోనస్ రైతులకు అందజేస్తూ వారికి అదనపు ఆదా యాన్ని సమకూరస్తుందన్నారు. రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా బోనస్ అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అద నంగా అందజేస్తున్న బోనస్ తో రైతులు ఆనంద పరవశం చెందుతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీ. ఈ.ఓ తిమ్మరాజు సంతోష్, బోనస్ పొందిన రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6,7 న జేఎన్టీయూ లో జాతీయ స్థాయి వర్క్ షాప్

**- ప్రిన్సిపాల్ డా.శ్రీధర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7 వ తేదీలలో అర్దురోబోటిక్స్ జాతీయ స్థాయి వర్కుషాప్ నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ పోస్టర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థులకు వారణాసి ఐఐటీ వారితో సర్టిఫికెట్ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆర్థినో బోర్డు సహయంతో ఏడు రకాల రోబోట్స్ ను తయారు చేయడం నేర్పించనున్నట్టు తెలిపారు. ఇట్టి వర్క్ షాప్ ఇంజనీరింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సలహాదారు పి.స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి. లోకేష్, బి.శ్రీనాథ్, వై. లావణ్య, ఎం.సంగీత,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొద్ద శంకర్ రూ.2.50 లక్షల ఎల్.ఓ.సి మంజూరు చేశారు. రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామానికి చెందిన రొద్ద శంకర్ కు ఊపిరితిత్తుల వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు, సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సి.ఎమ్ అర్.ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ఈ నిధులు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ నిధులు మంజూరు చేసి, అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.